సమష్టిగా ఎన్నికలు నిర్వహించాలి

ఏఆర్‌ఓఎస్ ఎల్లారెడ్డి, సర్కిల్ డీసీ సుభాష్‌రావు

సికింద్రాబాద్,మార్చి12: రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగేలా చూడాలని సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ ఏఆర్‌ఓఎస్ అధికారి ఎల్లారెడ్డి అధికారులకు సూచించారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఆర్‌ఓఎస్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ..గత అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి సహకారంతో ఎన్నికల విధులు నిర్వహించిన సెక్టోరల్ -పోలీసు అధికారులు,సిబ్బంది రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగేలా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. అనంతరం సికింద్రాబాద్ సర్కిల్ డీసీ సుభాష్‌రావు మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టీమ్ వర్క్ చేయాలని కోరారు. ఏసీపీ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో సున్నితమైన, సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్-పోలీసు అధికారులతో పాటు ఎన్నికల విభాగం సెక్షన్ ఇన్‌చార్జి భుజేందర్‌బాబు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి, ఏఆర్ఓ,జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డీసీ సుభాష్‌రావు తదితరులు

క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

ఇటీవల క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన దీపక్ జాన్‌ను మంగళవారం పద్మారావునగర్ లోని పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.అనంతరం పలు అంశాలపై చర్చించారు. - సికింద్రాబాద్,మార్చి12:

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

కాచిగూడ,మార్చి 12 : ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. రహమత్‌బాగ్, విక్రంనగర్‌లో ఫిట్‌నెస్ జిమ్, ఇందిరానగర్‌లో పవర్‌బోర్‌ను మంగళవారం కేంద్రమంత్రి, కాచిగూడ కార్పొరేటర్ ఉమ రమేశ్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణయాదవ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కన్నె రమేశ్ యాదవ్, కృష్ణకుమార్,సుభాశ్‌పటేల్, క్షీర్‌సాగర్, నర్సింగ్‌రావు,అశోక్ కులకర్ణి, భీంరాజ్, సంతోష్, లావణ్య, తార, రమాదేవి, రవియాదవ్ పాల్గొన్నారు.

మెట్రో విస్తరణకు సహకరించాలి

మేడ్చల్, మార్చి 12: హైదరాబాద్ మెట్రో మేడ్చల్ వరకు విస్తరణ జరిగేలా సహకరించాలని మెట్రో రైలు సాధన సమితి సభ్యులు కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నెల గద్దర్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.వెన్నెలను కలిసిన వారిలో మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్ రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జార్జ్, మోహన్ రెడ్డి, నాగేశ్, అమరేందర్ రెడ్డి, బాలాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాసిన్ మృతి బాధాకరమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాంగోపాల్‌పేట్ డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు యాసిన్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని నల్లగుట్టలోని వారి నివాసానికి వెళ్లి యాసిన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. - బేగంపేట్, మార్చి 12:

రీస్టోరింగ్ పనులు పరిశీలన

బీజేఆర్‌నగర్‌లో జలమండలి ఆధ్వర్యంలో డ్రైనేజీ పైపులైను పనులు జరిగిన తరువాత శిథిలమైన రోడ్లకు రీస్టోరింగ్ పనులు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ జరుగుతున్న పనులు సక్రమంగా లేవన్న స్థానికుల ఫిర్యాదు మేరకు అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషకుమారి మంగళవారం బస్తీలో పర్యటించారు. ఈ విషయమై జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రీస్టోరింగ్ పనుల్లో నాణ్యత లోపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. - అమీర్‌పేట్, మార్చి 12 :

కుష్ఠువ్యాధిపై అవగాహన

బన్సీలాల్‌పేట్, మార్చి 12 : కుష్ఠు అనేది కేవలం చర్మవ్యాధి మాత్రమేనని, బస్తీలలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు వివరించాలని జిల్లా పారా మెడికల్ అధికారి కే.వసంత అన్నారు. ఈ మేరకు మంగళవారం గాంధీ దవాఖాన, బోయిగూడ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పీహెచ్‌ఎన్, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లకు అవగాహన శిబిరాలను నిర్వహించారు. అనంతరం పారా మెడికల్ అధికారి కే.వసంత మాట్లాడుతూ.. ఇంటింటికీ వెళ్లి కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి సరైన చికిత్స అందించేందుకు కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమం ఈ నెల 24 వరకు కొనసాగనున్నట్లు డిప్యూటీ పారా మెడికల్ అధికారి అజ్మీరా రమేశ్ నాయక్ తెలిపారు.

ఆరోగ్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా పారా మెడికల్ అధికారి కే.వసంత

నీటి సమస్య పరిష్కారానికి కృషి

కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్‌లో పవర్‌బోర్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్, మార్చి 12 : తాగునీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బండమైసమ్మ నగర్ డబుల్ బెడ్‌రూమ్‌కాలనీ, చాచానెహ్రూనగర్‌లలో రూ.18 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మూడు నూతన పవర్‌బోర్లను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం బోయిగూడలోని ఐడీహెచ్ కాలనీలో అంగముత్తు శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, వై.నర్సింగ్‌రావు, కే.కిషన్, మాళవిక లతో పాటు 25 మంది యువకులను ఆయన బీజేపీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి ప్రధానమంత్రి మోదీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సరళ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బి.శ్యామ్‌సుందర్ గౌడ్, నాయకులు టి.రాజశేఖర్‌రెడ్డి, పిఎల్.శ్రీనివాస్, ఆనంద్‌యాదవ్, హరినాథ్‌నాయి, గుండు కృష్ణ, ఎస్.రాజు, సురేశ్‌కుమార్, పురూరవరెడ్డి పాల్గొన్నారు.

ఓయూలో ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మ దహనం

ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 12: కేరళలోని పశువైద్య విశ్వవిద్యాలయంలో వెటర్నరీ సైన్స్ రెండో సంవత్సరం చదువుతున్న సిద్ధార్థన్ అనే విద్యార్థి ఆత్మహత్యకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ నాయకుల వలన ఒక నిండు ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏబీవీపీలో పనిచేస్తున్నాడనే కారణంగానే విద్యార్థిపై కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థుల సంక్షేమం కోరుకుంటున్నారా, వారి హత్యలు కోరుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వీతేజ, స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీహరి, రాజు, నాయకులు అశోక్, కోటేశ్, వికాస్, సాయి, ప్రశాంత్, దృహన్, విష్ణు, చైతన్య, శివశంకర్, రాజేందర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో..నూతన డైనింగ్ బ్లాక్ ప్రారంభం

డైనింగ్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న ఓయూ అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 12: ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన డైనింగ్ బ్లాక్‌ను అధికారులు మంగళవారం ప్రారంభించారు. నాలుగు వేల 596 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించిన ఈ భవనంలో ఒకేసారి 237 మంది విద్యార్థులు కూర్చుని భోజనం చేయవచ్చు. రూ. 39.5 కోట్ల వ్యయంతో 500 మంది విద్యార్థులకు సరిపోయే హాస్టల్ భవన నిర్మాణం కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని ప్రొఫెసర్ రవీందర్ తెలిపారు. జీ ప్లస్ 3 అంతస్థుల్లో 1.59 ఎకరాల్లో 133 గదులతో ఈ హాస్టల్ నిర్మిస్తున్నట్లు వివరించారు. క్యాంపస్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న హాస్టళ్ల నిర్మాణం పూర్తయితే ఇరవై ఏళ్ల వరకు విద్యార్థుల వసతికి ఇబ్బందులు ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యా నాయక్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ మంగు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డగుట్టలోని బాబూ జగ్జీవన్ రామ్(బీజేఆర్) భవనంలో స్థానిక బీఆర్ఎస్ నాయకురాళ్లు, మహిళలు, అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలిసి మహిళా వేడుకలను జరుపుకున్నారు.అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. - అడ్డగుట్ట, మార్చి 12

బన్సీలాల్‌పేట్‌లో మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బండమైసమ్మనగర్ బస్తీలో మంగళవారం ఎస్ఆర్డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేసి, అభినందించారు. మహిళా సాధికారత కోసం తమ సంస్థ అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని కో ఆర్డినేటర్లు శివరాణి, పార్వతి, ఇందిరా భారతి తెలిపారు. - బన్సీలాల్‌పేట్, మార్చి 12 :

డ్రైనేజీ వ్యవస్థకు సమూల ప్రక్షాళన

గోల్నాక అశోక్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మార్చి 12 : భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థకు ప్రక్షాళన చేస్తున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో రూ.10 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పైపులైన్ పనులను కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రహదారుల అభివృద్ధి, ఫుట్‌పాత్‌ల సుందరీకరణ చేస్తున్నామన్నారు. బస్తీలో పాదయాత్ర చేస్తూ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులు ప్రారంభం

బంజారాహిల్స్,మార్చి 12: బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని నందినగర్‌లో మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు రూ.9.6లక్షల వ్యయంతో చేపట్టిన పైపులైన్ పనులను మంగళవారం వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీలో పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని లో ప్రెషర్‌తో నీళ్లు వస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. జలమండలి అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ కవితా రెడ్డి హామీ ఇచ్చారు.

బెంగళూర్ రైల్లో దొంగతనం

కాచిగూడ, మార్చి 12: బెంగళూర్ రైల్లోని ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మణికొండకు చెందిన సంజయ్‌కుమార్ మిట్టల్ కూతురు పర్చి మిట్టల్ బెంగళూర్ నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్‌లో వచ్చి బ్యాగును చూసుకునేసరికి అందులో ఉండాల్సిన 10 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2 వేలు కన్పించలేదు. మంగళవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ పూర్ణచందర్ తెలిపారు.

చెంగల్‌పట్టు రైల్లో స్నాచింగ్

కాచిగూడ,మార్చి 12 : చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న మహిళ మెడలోంచి గుర్తు తెలియని వ్యక్తులు బంగారు గొలుసును తస్కరించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడకు చెందిన వెంకట సుబ్రమణ్యం సతీమణి బంధ సత్యవాణి తిరుపతి నుంచి భర్తతో కలిసి చెంగల్‌పట్టు రైల్లో కాచిగూడకు వస్తున్నది. మార్గమధ్య కర్నూల్ రైల్వేస్టేషన్ క్రాసింగ్ సమీపంలోని గుర్తు తెలియని వ్యక్తులు బోగిలోకి వచ్చి ఆమె మెడలోని 7 తులాల బంగారు గొలుసును తెంపుకుని పారిపోయాడు. మంగళవారం రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని, విచారణ నిమిత్తం కర్నూల్ రైల్వేస్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ పూర్ణచందర్ తెలిపారు.

మానసిక సమస్యలను దాచి పెట్టొద్దు

అమీర్‌పేట్, మార్చి 12: మారుతున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తీవ్రమైన మానసిక వత్తిడికి లోనవుతున్నారని, నిస్సంకోచంగా తమ మానసిక పరిస్థితిని తన కుటుంబ సభ్యులు, వైద్యులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం కనుగొనాలని అమీర్‌పేట్ ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి సైకియాట్రి విభాగం వైద్యులు డాక్టర్ నితిన్ కొండాపురం పేర్కొన్నారు. మహిళల్లో మానసిక ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఆస్టర్ ప్రైమ్ ఆధ్వర్యంలో అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో మంగళవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా మెట్రో ప్రయాణీలకు మహిళలు ఎదుర్కొంటున్న వత్తిడికి సంబంధించి డాక్టర్ నితిన్ కొండాపురం అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందజేశారు. తమ ఇంట్లో మహిళల నుంచి వత్తిడి విషయమై వస్తుండే విషయాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఇతర ఆరోగ్య సమస్యల్లాగే మానసిక సమస్యలు కూడా వైద్యంతో తగ్గుముఖం పడుతాయని, ఈ విషయంలో ఆడ, మగ అనే బేధం లేకుండా ఎవరైనా తమ సమస్యలను తమ కుటుంబ సభ్యులు లేదా వైద్యుల దగ్గర ప్రస్తావించాలన్నారు.

మెట్రోస్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి12 : రాజకీయాలకు అతీతంగా ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. మంగళవారం ముషీరాబాద్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీ, కళాధర్‌నగర్‌లలో రూ. 24 లక్షల వ్యయంతో చేపట్టనున్న పార్కు అభివృ ద్ధి, రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఎం. సుప్రియా నవీన్ గౌడ్‌తో కలిసి ప్రారంభించా రు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బస్తీలు, కాలనీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్కిల్-15 డిప్యూటీ ఈఈ గీత, బీఆర్ఎస్ నాయకు లు ముఠా జయసింహ, కొండా శ్రీధర్‌రెడ్డి, ఆ కుల అరుణ్‌కుమార్, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, శోభ, ఎయిర్‌టెల్ రాజు, టెంట్ హౌస్ శ్రీనివాస్, మీడియా సెల్ ఇన్‌చార్జి ము చ్చకుర్తి ప్రభాకర్, బీజేపీ నాయకులు ఎం.నవీన్‌గౌడ్, బద్రినారాయణ, అనిల్ పాల్గొన్నారు.



ఫ్రెండ్స్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

మహిళా సదస్సుకు.. పొదుపు సంఘాల మహిళలు

సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన మహిళా సదస్సుకు పలు డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివెళ్లారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా సదస్సు కార్యక్రమానికి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఐదు డివిజన్ల నుంచి మహిళలు ,మహిళా పొదుపు సంఘాల సభ్యులు తరళివెళ్లారు. ఆదం సంతోష్‌కుమార్ ముందుగా జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ కార్యక్రమలంలో నాయకులు కొండల్ వెంకటేశ్వర్ రావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. - సికింద్రాబాద్,మార్చి 12:

కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు పంపిణీ

హిమాయత్‌నగర్,మార్చి12: పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కావొద్దని మాజీ సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టిన కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి తెలిపారు. మంగళవారం నారాయణగూడలోని క్యాం ప్ కార్యాలయం ఆవరణలో అర్హులైన 8 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.

కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి